**కథానిక:**

# విధివ్రాత

అతన్ని మూర్ఖుడంటుంది ప్రపంచం. ప్రపంచం మూర్ఖుడంటూందేకాని అతనికి ప్రపంచంతో సంబంధంలేదు. సంబంధంలేదంటారు కొందరు. కొందరు అతనికి పిచ్చిఅంటారు కొందరు అప్రయోజకుడు అంటారు. కొందరు నిర్భాగ్యుడంటారు. కొందరు పాపి అంటారు. ఎవరు ఏమన్నా సంతోషంగా నవ్వుతాడు. కొందరి మాటలకు ఏడుస్తాడు. ఆ ఏడుపూ ఆ నవ్వూ రెండూ అతనికిఒకటే. రెండింటికిగల భేదము శూన్యము. మరికొందరు చిన్నపిల్లలు రాళ్ళు రువ్వుతారు. ఆరాళ్లే పూలబంతి అనుకొని, "రువ్వండి రువ్వండి" అంటాడు. సంతోషమనుభవిస్తాడు. మరుక్షణం దుఃఖాన్ననుభవిస్తాడు అలాంటప్పుడు చూస్తుంది జానకమ్మ. తల్లిహృదయం ద్రవిస్తుంది. ద్రవించిన హృదయావేదనే కన్నీరుగా మారుతుంది. నాన్నా అని జానకమ్మ కేక వేస్తుంది. ఆ కేకలోనేవుంది తల్లి ఆరాటం. సీనూ అంటూ ఇంట్లోకి పిలుస్తుంది.. రాడు. చే పట్టి, పసికందును హృదయానికి హత్తుకొన్నట్టు, హత్తుకొని ఈడ్చుకువస్తుంది. పరుగు తీస్తాడు. తనూ తప్పించుకొని పరుగిడుతుంది. "(?)" పరుగిడలేక "వుస్సూ" అని కూర్చుంటుంది. పరుగెత్తినా సీను ఎక్కడనిలుస్తాడో తెలియదు.

వెళ్లి కూర్చున్న జానకమ్మ కీలుబొమ్మలా మరల లేస్తుంది. యాంత్రికంగా కాళ్ళుమెదుపుతుంది. మనసులో లేకపోయినా అలా ఇంటి వైపు వెళ్లుతుంది. ఇంటిలో పెద్దహాలు మధ్య నిట్టూర్పులతోకూలబడుతుంది జానకమ్మ. అమ్మా జానకమ్మగారూ మీరు చింతించి ప్రయోజనము లేదుతల్లీ. దేవుడు ఎప్పుడైనా మంచిచేయక మానడు, మంచి చేస్తాడు" అంటాడు ఆ వూరి పెద్ద.

మరొక పెద్ద అంటాడు 'నీవు దుఃఖపడితే మేము చూడలేము తల్లీ. నీదుఃఖం చూస్తే మాకు కడుపులో కత్తి దూరినట్లుంది. మేం తట్టుకోలేము.

చింతించకమ్మా.ధైర్యంగాయుండు. మేమింత మందిమున్నామా నీప్రాణానికి, ఈ దుఃఖంతోనే వెళ్ళబుచ్చకు కాలం. వున్నదాంట్లో సుఖపడాలి. నీవు సుఖంగావుండి కన్ను మూస్తే మాకంతే చాలు. మీవాళ్ళం మేమింతమంది ఉండగా విడిచిపెట్టామా చెప్పు" అఅన్నాడు దగ్గర దాయాది. చాలా జాలికలవానిలాగ.

తన్ను నమ్మినబంటు అంటాడు. "జానకమ్మ తల్లీ దేవుడు మేలు చేస్తే బుద్ధి మారుతుందిలేమ్మా, నీవు దిగులుపడకు.మేము కుదుటబడే మార్గాన్ని మాశాయశక్తులా వినియోగిస్తాం. కావాలంటె మాప్రాణాలైనాఅర్పిస్తాం" అన్నాడు.

ఇంకొక దగ్గర వేదాంతి అంటాడు. "అమ్మా అంతా విధిలీల. మానవులం మేమేంచేసినా కాదు తల్లీ. అంతా విధివశం. విధి రెండువిధాల కల్పించాడమ్మా. ఒకటి సుఖం. రెండు దుఃఖం. దుఃఖాన్నే నరకమంటారు. సుఖాన్నే స్వర్గమంటారు. చస్తే నరకమో స్వర్గమో అంటారు. రెండూ ఇక్కడే వున్నాయి. అక్కడ అనునది యెంతమాత్రమూలేదు. నీకువిధి కావలసిన ధనాన్ని కల్పించాడు సుఖపడమని. డబ్బుతోనే సుఖమంటారు. అదికల్ల. డబ్బుతో ఎప్పుడూ సుఖపడలేము. మనస్సులో శాంతి సౌఖ్యాలురెండూ వుంటే జీవితం సుఖప్రాయమవుతుంది.

---

## "స్తంభపురి"

---

చూడుతల్లీ ఆచెట్టుక్రింద అనాథ దరిద్రులు యెంత సుఖాన్ననుభవించు తున్నారు."

కొంతసేపు తెప్పరిల్లుకొన్న జానకమ్మ మిగతావారిని "మీరు వెళ్లండి నాయనా, నా బ్రతుకు ఈలా బండబడింది."అంది దుఃఖంతో జానకమ్మ. "సీనూ" అంటుంది. ఆశబ్దం ఆకాశంలోని గాలిలో లీనమై తలక్రిందు లవుతుంది. వస్తాడని ఎదురుచూస్తుంది. చూసిచూసి కన్నులు కాయలు కాస్తుంది. రాడు. తనెంతసేపు చూసిందీ తనకేతెలియదు. ఎదురు చూడకనే వస్తాడు.

"ఏంనాయనా సీనూ" అంటుంది అప్యాయతగా. నిరుత్తరంగా వుంటాడు. "అన్నంపెట్టనా బాబూ" అంటూంది. నిరుత్తరంగా వుంటాడు. కలిపినోటపెడ్తే తింటాడు. నీళ్ళుత్రాగిస్తేత్రాగుతాడు. ఇదేంఖర్మనాయనా అని కంటతడిపెడుతుంది. అందుకు ఫకఫక నవ్వుతాడు. తనయింటి పరిచారకులు మెత్తని పడక వేస్తారు. నిశ్చింతగా పడుకొంటాడు. పడుకొన్నవాడు ఎంతసేపుపడుకొంటాడో తనకే తెలియదు. పడుకొన్నంతసేపూ తీయని కలలు కంటాడు. "హాయి. హాయి." అనుకొంటాడు. తనంతకుతాను కలవరింతలుగా, కలవరిస్తాడు. యెంతసేపతనునిద్రాదేవికౌగిటిలో ప్రశాంతంగా జోకొట్టినట్టు హాయిగా నిద్రపోతాడో అతనికే తెలీదు.

అలాంటప్పుడు జానకమ్మ అన్నంతింటానికని వెళ్లుతుంది. సీను యింట్లో వుండువరకూ ఏపనైనా శాంతంగా చేస్తుంది. సుఖంగానూ ఉంటుంది. అతను నిద్రిస్తూంటే అతనిపైనే చెయివేసుకొని చిన్నపాపాయి ప్రక్కన జోగొడుతూ పరుండినట్లు పడుకొంటుంది. అలాంటప్పుడు తనూ పెద్ద హంసతూలికా తల్పంపై పరుండినట్లు అనుకొంటుంది. ఆ దివ్య భవనమునందు అలాంటి దివ్య హంసతూలికా తల్పాలు ఎన్నోవున్నాయి. వాటికి పనిలేక సక్రమ పద్ధతిలోవుండలేక చిందర వందరగా సోమరులై పొర్లుతున్నాం. ఆసీను ఆదరించంది మనకెందుకీ శృంగారమనుకొని దుమ్ముపట్టి దయ్యాల్లాగా తయ్యారయ్యాయి. ఈలాంటి దృశ్యాలను తన కళ్ళారా చూచి దుఃఖం పొందుతూ సీనూ ప్రక్కనే పండుకొంటుంది. అప్పుడా మాతృమూర్తికి ప్రశాంత ఏర్పడి హాయిగాతనూ నిద్రిస్తుంది. ఆ నిద్రిస్తున్నంతసేపూ ఆనందంగా కలలు కంటుంది. ఎప్పుడు తెల్లవారతుందో ఆమెకే తెలీదు. గాభరాగా లేస్తుంది ప్రక్కన సీనూ పైనున్న చెయ్యి పరుపుపై వుంటుంది. సీనూ అని చావునెక పెడుతుంది. పాపం ఆక్షణికమైన సుఖం మాయమవుతుంది. ఆమోము వాడి నిర్జీవంగా ప్రస్ఫుటపడుతుంది మరల యథావిధిగా అగాధమైన యోచనా సముద్రములో పడి ఆ అలలకు తట్టుకోలేక ఉక్కిరి బిక్కిరి అవుతుంది. ఇదివారి నిత్యజీవిత గాథ.

జానకమ్మకు కావలసినంత ఆస్తి వుంది. ఆవూరు పొలిమేరలో చక్కనైనమాగాణి ఇరవై యెకరాలువుంది. ఆ పైన చింతమామిడి తోపులూ వగైరా ఎన్నో. అందుకు తోడు కావలసిన వరంబడి వుంది. తనదగ్గర మాటలు చెప్పిన వారు తిన్నంత తిని తనకుయిచ్చిందిచాలు. ఆమెసొత్తు తిననివారుండరు ఆవూళ్లో. అందుకే ఆవూరివారందరికీ అభిమానం, నిజమైన జానకమ్మని తలచేవారు. అందులో ప్రతి ఒక్కరికి తగని అభిమానముఆమెనుచూస్తూనే. భర్త రఘు మిలటరీలో చేరేటప్పుడు సీను పసికూన. రఘు మిలటరీలో గొప్ప డాక్టరు. వెలకు వందలకు వందలు సంపాదనవుంది. తాను తిని త్రాగి వందల రూపంలో యింటికి పంపేవాడు. డబ్బును. రఘు పంపే డబ్బు తన వూరిలో రాబగ్ చేరి ఇనప పెట్టెలలో మూగుతూంది. ఆద్రవ్యమును చూచినప్పుడు క్షణికంగా సంతోషపడేది. మరుక్షణమే కుమిలిపోయేది.ఎందుకింత డబ్బు పంపుతున్నారు. ఎవరికి కావాలి. అతను లేంది. ఏంసుఖపడమని రమ్మంటే రాక ఐదు సంవత్సరాలేగా అంటారు. అబ్బ, ఇంకా ఐదు సంవత్సరాలే. ఈ ఎడబాటు. అని మరలాక్రుంగి కృషించేది.

అమ్మా అని సీను వేసిన ఆచిన్నపుత్రుని కేకవిని ఆదు:ఖం తేరుకొనేది.

రానాన్నా ఏంకావాలి నాన్నా" అని అడిగేది. ఆ చిన్నారి వచ్చీరాని మాటలలో ఏదో అర్థంకాని మాటలు చెప్తుంటే చిలక పలుకులు లాగా విని సంబర పడేది. కాలచక్రం గిర్రున తిరుగుతూంది

జానకమ్మకు అన్నీ కష్ట దినాలే "రామాయణంలో జానకమ్మకు కొద్ది సంవత్సరాలే కష్టం. ఈమెకు జీవితాంతం దుఃఖమే. రఘు ఇంటికిరావటానికి దినములు దగ్గరకొస్తున్నాయి అనుకొని కుదుటపడ్డట్లయింది జానకమ్మకు. ఆకాశం విరిగి పైనపడ్డట్టైంది. కొన్ని వేల రూపంతో డబ్బును చూచింది. ఆలక్ష్మి నిజంగా లక్ష్మిగాదు. తనపాలిటి బీభత్స దేవతగా అగుపించింది. 'కెవ్వు"మన్న జానకమ్మ ఎప్పుడు తేరుకొందో తెలియదు. ఆ డబ్బుతోపాటు ఈలా తేలింది. పుత్తరంతో రఘుదగ్గరకు రాలేక శాశ్వతంగా అంతరిక్షంనుంచి అంతరిక్షంలోనే ఆగాలిలో కలిసి రివ్వున పైకేపోయాడని వుంది. ఆ తుఫాను దెబ్బకు గిలగిలలాడింది.

ఆపూరివారెందరో ఒదార్చారు. ఒదార్చలేక పోయారు. అమ్మా అన్నసీనూ పిలుపుకిపుత్తరం ఇచ్చింది.

'ఏం నాయనా రా'అని ఒడిలో కూర్చోపెట్టుకొంది.

'అమ్మా మరి. అమ్మా మరి నీవ్వేడిస్తే నాకూ ఏడుపు వస్తాదమ్మా' అన్నాడు గోముగా.

ఆమాటతో ఏడుపాగి పోయింది. 'రానాయనా నేను ఏడవనులే' అని తనంతకు తానే వోదార్చుకొంది. కాలంమారిపోతూంది. ఆపూరిబడిలో సీనూ చేరాడు. అతను పాటశాలకు పోతానంటే అతనికి కావలసింది సమకూర్చుతుంది. అతనికి గాని తాను బ్రతకాలంటుంది. అతని ఆనందమే తన ఆనందమంటుంది. సీనూ అచ్చం తండ్రిలాగా తయారవుతున్నాడు. అవేకళ్లూ అదే ముఖము, అదే ముక్కు, అదే దేహ సౌష్ఠవము,' అని తనకు తాను మురిసిపోయేది. సీను ఆపూరి చదువు ముగించాడు.

'నేను అమ్మా నేను పై చదువుకు పట్నం వెళ్తానన్నాడు. ఆమాటతో దిగులు' పడింది. నిన్ను పంపలేనంది. మీనాన్న నామాట వినక వెళ్లారు. ఆయన ఎడబాటుసహించలేక కప సడుతున్న కొద్దిరోజులుగా ఆ గాయం మానుతుంటే నిన్ను పంపలేను' తండ్రి అంది. ఆమాటకు సరేనన్నాడు. తల్లిమాటను జవదాటలేక.

అందుకుతోడు ఆపూరి పెద్దలు 'నాయనా ఏంలోటు వచ్చిందయ్యా. కావలసినంతవుంది. తిని త్రాగి సుఖంగా కాలంగడపొచ్చు. తల్లిమాట వినవయ్యా' అని మందలించారు.

అందరికీ సరేనని చెప్పి అందరినీ సంతోషపెట్టాడు. వూరందరి మాటే నామాటంటాడు. వూరందరి సౌఖ్యమే తన సౌఖ్యమనుకొంటాడు. ఆ మంచితనమే అతన్ని వేనోళ్ల పొగుడుతుంది. చిన్నవయస్సులోనే అతని మాటకు ఎదురులేకపోయింది.

జానకమ్మ సీనూను ఒక ఇంటివాణ్ణి చేయాలని ఉబలాట పడుతూంది. తనకు ద్రవ్యం ప్రధానం కాదంటూంది. కావలసింది గుణం గల కోడలు కావాలంటూంది జానకమ్మ.

సీనూ అనేవాడు. "నాకు షట్కర్మ నిరత" అయిన ఇల్లాలు కావాలి.

అలా సంబరపడే జానకమ్మకి ఇంటికి మట్టాలు వస్తున్నారు. పోతున్నారు. నే పిల్లనిస్తానంటే నే పిల్లనిస్తానని. వచ్చిన వాళ్ళందరిలోనూ బాగా పిండివంటలుమెక్కి కావలసిన మర్యాదలు జరిపించుకొని వెళ్ళుతున్నారు. వారంతకువారే ఈ యింటి కోడలుగానూ ఏతల్లి నోచుకొందో అనుకొంటూ వెళ్ళుతున్నారు.

ఈ సంబరంలో మునిగి తేలుతూంది జానకమ్మ. కొన్నిరోజులకు పంచరంగుల చిలుక లాంటి అనసూయను ఎన్నుకొన్నారు. అందరూ నచ్చిందన్నారు. ఆఅమ్మాయి యేం పుణ్యం చేసుకొంది. ఈ ఇంటి కోడలు కావటానికి అను కొన్నారు ప్రజానీకం. అందరూ చేరి ఆ అమ్మాయి లనూ ముడివేశారు.

ఆ అమ్మాయి ఇంటికివచ్చినప్పట్నించి ఆయింటికి ఒక కళ ఏర్పడింది. నూతన చైతన్యంతో కళకళ లాడుతుంది. మాసిమలినమైన ప్రతివస్తు అంగుళ ప్రదేశమూ నూతన కళతో నిగనిగలాడుతూంది. జానకమ్మ సంబరానికి మేరలేకపోతూంది. ఆమె ఇన్నిరోజులకు యిప్పుడు ఇంటిని ఒక స్వర్గ మందిరమనుకొంది. ఆ చిన్నారి కోడలునూ కొడుకునూ చూచి ఆనందిస్తూంది.

సీనూ అలానే అనుకొన్నాడు. తానునవయవ్వన మన్మథుడను కొన్నాడు. తన అర్ధాంగిని నా చిన్నారి రతి అనుకొన్నాడు. ఆపూరిపొగడింపులకూ తన యింటి సఖాలకూ, పొంగి తబ్బిబ్బులవుతున్నాడు. తన మట్టాలూ అతనికి ఒక ప్రత్యేకమైన గౌరవాన్ని ఇస్తున్నారు. ఇన్ని గౌరవాలను అందుకొంటున్నా సీనూ తను ఈ ప్రపంచాన్నే మరచి తబ్బిబ్బులవుతున్నాడు.

రోజులు బండిచక్రంలాగా దొర్లిపోతున్నాయి. అనూకు నెలతప్పిందన్నారు. ఆమెకదిలితే కరిగిపోతుందని సేవకావృత్తి చేసేవాళ్ల సంఖ్యఅధికమయింది. వంశం పెరుగుతూంది అన్నారు. చుట్టాలు అనూ నెల తప్పినప్పట్నుంచి దినముకొక రంగు మారుతూంది. ఆమె ఏమికోరితే అదితెచ్చి ఆమెమురిపాన్ని తీర్చేందుకు సంసిద్ధులుగా వున్నారు. ఆమె అలాంటి వికారమైన కోరికలు కోరేరకం మనిషిగాదు.

అనూ పుట్టింటివారు వచ్చారు. అనూను పంపమన్నారు. ఆ మాటతో సీనూమనస్సు అందుకుతోడు జానకమ్మ మనస్సు బాధతో ఉస్సూమంది. వీరి మనోభావాలను కనుగొన్నది అనూ. పుట్టింటివారికి చెప్పింది నేను రాలేను నాన్నా అని ఆమాటవిన్న అనూనాన్న దిగ్భ్రాంతిచెందాడు ఆడపిల్లలు పుట్టినింటికి రమ్మంటే సంబరపడే వాళ్ళు. అలాంటప్పుడు లోకవిరుద్ధమైన పలుకునువిని విస్మయులైనారు. సీనూ శ్రుతికలిపాడు. అనూను పంపడానికి వీలులేదనీ చెప్పాడు. నేను అనూను పంపి ఈ ఇంట్లో వుండలేనంది జానకమ్మ. ఈ అందరి మనస్సులూ కనుగొను అనూనాన్న తన కూతురు ఈ అభిమానానందుకొన్నందుకు సంతోషపడ్డాడు. అందుకు తోడు అల్లుడి హోదా మంచితనమూ చూచి మరీమరీ మురిశారు ఆమామగారు.

వచ్చిన మామగారిని చల్లగా పంపాడు సీను. రోజులు వెళ్ళుతున్నాయి. నవమాసములూనిండాయి అనూకి. అనూ బాధ పడుతూంది. ప్రతి ఒక్కమాతృమూర్తి అనుభవించే బాధను.

సాయంత్రం అయింది. ఎవరినోట చూచినా అనూను గురించే పలుకులు వెలువడుతున్నాయి. అందరూ సీను ఇంటిముందు గుమిగూడారు. అందులో చిన్న గలభా లేచింది. సీనయ్యకు కూతురంటే, కాదు కొడుకని, కొడుకంటే కాదు కూతురని. ఆగలభాకు సీనూ చిన్ననవ్వు సమాధానంగాపుచ్చుకొన్నారు. మీకెందుకింతవాదనకొద్ది సేపట్లో తేలుతుంది గదా అన్నాడు ఒకడు. 'ఏం మేము వాదాలాడుకొంటే నీకేమయ్యా?' అంది ఒక విగ్రహం బుంగమూతితో.

లోపలనుంచి ఏం పుత్తరంవస్తుందో అని తహతహలాడు తున్నారు. కెవ్వుమన్న కేక వినబడింది. ఎగిరిగంతేశారు. సీనూ ఆత్రుతగా చూస్తున్నాడు ప్రత్యుత్తరానికిగాను. అందరి ముఖాలూ ఆనందంతో నిండాయి. ఒక ముదుసలిఅంది "అబ్బాగొంతు పెద్దది ఆడపడుచే" "లేదు మగే"అంది యింకొకకంటం. ఇలాతయారయింది వారి పరిస్థితి. కొంచెం వోపికపట్టండి అంతా తేలిపోతుందిగా అన్నారు మరికొందరు. లోనించి కబురు వచ్చింది మగబిడ్డేఅని పున్నమ చంద్రునిలాగున్నాడు అంది మరోకాను. సీనూకంట అప్రయత్నంగా ముత్యాలాంటి ఆనందాశ్రువులు రాలాయి. అక్కడుండు ప్రజానమ్మూ హాసంద కోలాహలాని కంతులేదు. ఈలాంటి పరిస్థితిని చూడలేక పోయింది విధి.

మరి కొంతసేపటికి పెద్ద ఆటంబాంబులాంటి మాట శ్రవణేంద్రియాల్లో దూరింది. అదిరి పడ్డారు. అమ్మగారు చాలా నీరసంగా వున్నారని. అందరి మోములు సూర్యుడుదయించనప్పుడుండు నల్లకలువకు మల్లే తయారయాయి. మాంచి చలికాలం. సీనూకు ఉక్కపోస్తూంది. స్వేదబిందువులు ఆపాదమస్తకమూ అలుపెడుతూన్నయి. అనూ అని గాపుకేక వేశాడు. అప్రయత్నంగా తనకుతెలియకుండానే ఉచ్చరించాడు. అనూ సామీప్యము చేరుకొన్నాడు. కన్ను తెరవలేక తెరిచి చూస్తూవుంది. అప్యాయతగా అతనివైపు చూచింది. ఈ జన్మకు ఇంతే మరో జన్మలో మీకలయిక తప్పదు అంది. మరీ యేమో మాట్లాడాలనివుంది. పెదవులు కదుపుతూంది. స్వరం పైకిరాక పోయింది. కన్నులు మూత

[తరువాయి 27 వ పేజీలో]

# విధి వ్రాత

[19 వ పేజీ తరువాయి]

బడ్డాయి. శాశ్వతంగా గాఢనిద్ర నందుకొంది అనూ...

వెర్రిగా 'అనూ — అనూ' అన్నాడు. గది ప్రతిధ్వనులయ్యేట్టు అరిచాడు. మరలా అరిచే శక్తి క్రుంగింది. నిశ్చలత ఆవరించిందిగదిలో. మూర్ఛపోయాడు. తనకెంతసేపుకి తెలివి వచ్చిందో అతనికే తెలియదు.

బంధువులంతా చుట్టూ మూగారు. 'చెయ్యి చేయనా, ముందు కార్యక్రమం చాలావుంది' అని చుట్టూ! మూగినవారంతా ధైర్యోక్తులు పలుకుతున్నారు. చెవిటివానిముందు మద్దెల వాయించినట్లుంది. చెవిటి, మూగి, రెండు చేరి లతణ్ణి బాధ పెట్తూంది. లేపారు. లేచాడు. అతన్ని చేబట్టి పిలుచుకుపోయారు. వెనకాలే వెళ్ళాడు. వారు ఎలాఆడిస్తే ఆలా ఆడుతున్నాడు కీలుబొమ్మలాగా.

అనూ దేహం భగ్నమవుతూంది. చిన్నపసికందులాగా ఏడుస్తున్నారు. తాను ఎంతసేపు ఏడ్చిందీ అతనికే తెలీదు. 'అనూ' అంటూ పరుగెత్తాడు. లతని మనస్సు మనస్సులో లేదు. ఎవరేమన్నా యేమిచేసినా అతనికి తెలిసే స్థితిలో లేదు. అందరూ పిచ్చివాడనడం ప్రారంభమైంది.

మరికొందరు అనసూయమ్మ ఆయింటికి భాగ్యదేవత. ఆ భాగ్యలక్ష్మి వెళ్ళింది ఇక సుఖం లేదు అన్నారు. ఆమె చల్లని చూపులు చూస్తుంటే ఈ వూరే చల్లగుంటుంది అన్నారు. ఆమె వెళ్ళిపోతూ ఈ పసికందుని మనకనుగ్రహించింది అన్నారు కొందరు.

ఆఇంట బానిసగాయున్న లక్ష్మి 'మాచిన్నదొరను నాకుయిచ్చి వెళ్ళింది. అని' అభిమానంతో ముద్దిడుకొంది అబిడ్డను.

'ఈ పాడుబిడ్డ ఆతల్లిని పొట్టను పెట్టుకొంది.' అన్నారు మరికొందరు. ఎవరేమన్నా జానకమ్మ మనస్సు ఆందోళనతో సతమతమవుతూ ఎవరికీ ఏమీ ప్రత్యుత్తరమియ్యలేకపోతూంది. ఆ చిన్నపాపాయి అవ్వ జానకమ్మను చూస్తే ఆబోసినోటితో నవ్వు ఒలగబోస్తూంది. కొంత అప్యాయతపొందినట్టే పొందిమరలాతనకూ ఆ పసికందుకూ సంబంధం లేదనుకొంటుంది. మరుక్షణమే 'లక్ష్మి'అని అరుస్తుంది. వచ్చిన లక్ష్మినిచూచి 'ఈ బిడ్డను తీసుకెళ్ళవే'అంటుంది.

'అమ్మగారూ మాకర్మకు ఈ ఈపసికందు ఏంచేస్తుందమ్మా. మీరు కుదుట పడండమ్మ గారూ' అంటుంది లక్ష్మి.


పాపం ఆ జానకమ్మకు మరలా ప్రారంభమయ్యింది నూతన విషాదపూరితమైనఅధ్యాయం

సీనూ పిచ్చాడు అయ్యాడు. అతనికీ ఈ ప్రపంచాకీ సంబంధంలేదు. ఆనందం అనే పదమే మాయమైంది. ఎప్పుడో కొంత ఆనందం అనుభవిస్తాడు. ఎప్పుడో అదెవరూ చెప్పరు. ఆనందానికికాదు. అభిమానానికికాదు. తనఇల్లు వుందని కాదు. తన గమ్యస్థానముందని కాదు. తనగమ్య స్థానం వేరేవుంది. అది అతనికేతెలుసు మరిఒకరికి తెలిసే స్థలంకాదు. అతను ఇంటి కెందుకురావాలి? అంటారెవరూ. ఏదోపాశంలా కాలికి తగులుతుంది. బండిని గుర్రం లాగినట్లు లాగుతుంది. తనకు తెలియకుండానే యాంత్రికంగా వస్తాడు. వచ్చిన వాణ్ణి తల్లిచూస్తుంది. గుడ్డలు మారుస్తుంది. వేయించుకుంటాడు. అన్నం తిన్నాననుకోడు. తినిపిస్తుంది. తలదువ్వుతుంది. జోకొట్టి నిద్రపుచ్చుతుంది విద్రిస్తాడు అంతే మరల ఎప్పుడు లేచేదీ అతని తెలియదు. 'అనూ...' అంటాడు. పరుగులిస్తాడు రాళ్ళు కంపలూ తొక్కుకుంటు. అతనికి తెలియదు. ఆకట్టులేవీ తెలియదు. అతని గమ్యస్థానం చేరుతాడు. ఆ రెండు కొండల మధ్య'అనూ...' అంటాడు. ఆ "పలుకు రాయి పలుకే" అనూ పలుకుతుంది అనుకొంటాడు. 'ఆ' అను అక్షరం వినిపిస్తుంది. తన అనూ ప్రత్యుత్తరం అనుకొంటూ ఆనందానుభవిస్తాడు. తను ఎంత సేపు కేకలేసేది తనకే తెలియదు. పొమ్మపిల్ని పడుకొంటాడు అకటిక నేలపైన. అదే తన పరుపు అనుకొంటాడు ఆ కారడవిలో ఎంత సేపుంటాడో ఎప్పుడు వస్తాడో తనకే తెలియకుండా వుంటుంది. ఇది సీనూ జీవిత గాధ.

ఆ యింటి లక్ష్మి ఆ పసికూనను చూచి ఆనందిస్తుంది గంతులేస్తుంటే.

జానకమ్మ క్షణమైనా ఆనందాన్ననుభవిస్తుంది పాపాయిని చూచినప్పుడు. తన సీనూ యింటికి వచ్చినప్పుడు. ఆనందం అంతే.

పలుకు రాయి సీనూకు అనందాన్నిస్తుంది సీనూ "విధివ్రాత" ఇలా పరిణమించింది.



దేవాలయ ప్రాంగణం – తాడిపత్రి



తుంగభద్ర తరంగిణి – హంపి ఫొటోలు: ఎ. కృష్ణారావు